





మాట తప్పిన రాష్ట్ర ప్రభుత్వంపై

# మార్పు కోసం బిజెపి ఉద్యమం

## హామీలు ఇచ్చారు.. అమలు మరిచారు..

హామీలిచ్చి మరచిపోవడం కేసీఆర్‌కు కొట్టినపిండి. అరచేతిలో స్వర్గం చూపించి ఆచరణలో మొండిచేయి చూపారు. టీఆర్ఎస్ కుటుంబ, నిరంకుశ, అహంకార, అసమర్థ, అవినీతి పాలనలో అన్ని వర్గాల ప్రజల గోస పుచ్చుకుంటున్నారు. మూడేళ్ల పాలనలో కేసీఆర్ వైఫల్యాలు ఏమిటో.. మాట తప్పడమేమిటో... ఓ సారి చూద్దాం.

### అయ్యా... కేసీఆర్ గారూ..!

- టీఆర్ఎస్ అధికారంలోకి వస్తే రైతు ఆత్మహత్యలుండవని చెప్పినా.. రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు కొనసాగుతుండడం మీ అసమర్థత కాదా..?
- రూ.లక్ష వరకు వ్యవసాయ రుణాలను ఏకమొత్తంలో మాఫీ చేస్తామని చెప్పి, నాలుగు విడతలుగా మాఫీ అంటూ రైతులకు రుణమాఫీ ప్రయోజనం దక్కకుండా చేసింది నిజం కాదా..?
- రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని చెప్పిన హామీ నెరవేరిందా..?
- నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పిన హామీ ఏమైంది..?
- మూతపడిన చెరకు ఫ్యాక్టరీలు వంద రోజుల్లోనే తెరిపిస్తామన్నారు.. నాలుగేళ్లయినా అవి ఎందుకు తెరుచుకోలేదు..?
- దళిత, గిరిజనులకు మూడెకరాల ఉచిత వ్యవసాయ భూమి హామీ ఏమైంది..?
- దళితుడ్ని ముఖ్యమంత్రిని చేయకపోవడం మాట తప్పడం కాదా..?
- సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలని ఉద్యమ సమయంలో డిమాండ్ చేసి.. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక సాకులు చెప్తున్నది ఎంఐఎంకు భయపడి కాదా..? నిజాం రజాకార్లను ఎదురించిన తెలంగాణ స్వతంత్ర్య పోరాట యోధులను అవమానం చేయడం కాదా..?
- యువతకు ఇంటికో ఉద్యోగం అన్న మీ హామీ ఏమైంది..?
- పేదలకు డబుల్ బెడ్‌రూమ్ హామీ ఏమైంది?
- ఎస్టీలకు ఇస్తామన్న 12% రిజర్వేషన్లు ఏమయ్యాయి..?
- అధికారంలోకి వచ్చాక అమరవీరుల కుటుంబాలను విస్మరించడం వాస్తవం కాదా..? తెలంగాణ ఉద్యమానికి వ్యతిరేకంగా పని చేసిన వారికి పదవులు ఇవ్వడం వాస్తవం కాదా..?
- అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం ఇస్తానని ఎందుకివ్వలేదు..?
- అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ అమరవీరుల స్మృతిచిహ్నం నిర్మిస్తామన్నారు.. అదెక్కడుంది..?
- కేజీ టు పీజీ ఉచిత విద్య హామీ ఏమైంది..?
- జిల్లాకు ఒక గవర్నమెంట్ ఇంజనీరింగ్ కాలేజ్ కట్టిస్తామన్న హామీ ఇంకెప్పుడు నెరవేరుతుంది..?
- మూతబడ్డ పరిశ్రమలు పునరుద్ధరిస్తామన్నారు.. ఇప్పటివరకు ఎన్ని పరిశ్రమలు పునరుద్ధరించారు..?
- ఇతర రాష్ట్రాల్లో పని చేస్తున్న తెలంగాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తామన్న హామీ అమలైందా..?
- సమగ్ర కుటుంబ సర్వే ఫలితాలేమిటి..? ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలు ఎన్ని..?
- జిల్లాకు ఒక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, నియోజకవర్గానికి 100 పడకల ప్రభుత్వాసుపత్రి అన్న హామీ ఏమైంది..?
- జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న హామీ ఏమైంది..? అంతర్జాతీయ హంగులతో కూడిన జర్నలిస్టు భవన్ సంగతి ఎంతవరకు వచ్చింది..?
- హైదరాబాద్‌ను ఇస్తాంబుల్, వరంగల్‌ను డల్లాస్, కరీంనగర్‌ను లండన్ అన్నావే.. ఏమైంది..?
- హైదరాబాద్ సిగ్నల్ ఫ్రీ సిటీ, స్కైవేల హామీలు ఏమయ్యాయి..?
- హుస్సేన్ సాగర్ ప్రక్షాళన జరిగిందా.. హుస్సేన్ సాగర్‌లో కొబ్బరినీళ్ల లాంటి నీళ్లు వచ్చాయా..?












Chief Minister K Chandrashekar Rao watering a sapling after planting it at Haritha Haram III programme at Lower Manair Dam in Karimnagar district on Wednesday

KCR vows to develop Karimnagar a la London

P5





మీరు తుంగలో తొక్కిన హామీల్లో ఇవి మచ్చుకు కొన్ని మాత్రమే. ఇలా చెప్పుకుంటూ పోతే అంతే ఉండదు. సకల జనులు, సబ్బండ వర్గాలు, తెలంగాణ కోసం పోరాటం, త్యాగం మీరు అధికారం అనుభవించడం కోసమేనా..? తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసమా..? ప్రజల గోస తీర్చని టీఆర్ఎస్ అసమర్థ పాలనపై పోరాడుదాం.. బిజెపి నేతృత్వంలో తెలంగాణను అభివృద్ధి చేసుకుందాం..!



# మోదీ నాలుగేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారం చేపట్టింది మొదలు దేశ సమగ్రాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. 'సబ్ కా సాథ్ - సబ్ కా వికాస్' నినాదంతో దేశంలోని సమస్త ప్రజల అభివృద్ధికి పాటు పడుతున్నారు. పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారు. నాలుగేళ్ల పాలనలో ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన ప్రజోపయోగ పథకాలు, కార్యక్రమాలను చూద్దాం.

- మోదీ ప్రభుత్వం ఇటీవల ముగిసిన పార్లమెంట్ సమావేశాల్లో వెనకబడిన తరగతుల జాతీయ కమిషన్‌కు (ఎన్‌సీబీసీ) రాజ్యాంగ హోదాను కల్పించి, బీసీల ప్రయోజనాలు పరిరక్షించేలా, వారి హక్కులను కాపాడేందుకు పూర్తి అధికారాలను ఎన్‌సీబీసీకి కల్పించి బీసీల ఆత్మగౌరవాన్ని పెంచింది. బిజెపి బీసీల పట్ల నిబద్ధతను చాటుకుంది. బీసీలకు 2018 బడ్జెట్‌లో 41% అధికంగా నిధులు కేటాయించింది.
- సుప్రీంకోర్టు నీరుగార్చిన ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని మరింత పటిష్ట పరచింది. వేధింపుల సంఖ్యను 25 నుండి 47కు పెంచి, బాధితులకిచ్చే నష్ట పరిహారాన్ని పెంచింది. ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి గత నాలుగేళ్ల బడ్జెట్‌లో రూ. 9500 కోట్లు కేటాయించింది.
- 2022 నాటికి దేశంలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్న లక్ష్యానికి అనుగుణంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఈ ఖరీఫ్ నుండి పంటలకు కనీస మద్దతు ధరను గణనీయంగా పెంచింది. ప్రభుత్వంపై ఏడాదికి రూ. 1500 కోట్లు భారం పడుతున్నా... రైతుల శ్రేయస్సుకే పెద్దపీట వేసింది. రైతులు పండించే పంటకు పెట్టుబడిపై ఒకటిన్నర రెట్లు కనీస మద్దతు ధర ఇస్తామని 2018 బడ్జెట్‌లో పేర్కొన్న మేరకు ఇటీవల 14 రకాల పంటలకు కనీస మద్దతు ధరను పెంచింది. వరికి క్వింటాల్‌కు రూ. 200, పత్తి క్వింటాల్‌కు రూ. 1130, వేరుశనగకు క్వింటాలుకు రూ. 440, కందులు క్వింటాలుకు రూ. 225, పెసర్లకు రూ. 1400, జొన్నలకు రూ. 730, మొక్కజొన్నలకు రూ. 275, మినుములకు రూ. 200 అదనంగా ఇస్తోంది. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనతో రైతులకు భరోసా ఇచ్చింది.
- రైతులకు సమృద్ధిగా ఎరువుల పంపిణీ. ఉత్పత్తి అయిన 100% యూరియాకు వేపపూతను తప్పనిసరి చేయడం వల్ల అక్రమాలకు తెరపడింది. **రూ. 5,500 కోట్లతో రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పునరుద్దరణ, 3000 మందికి ఉద్యోగాలు కల్పిస్తుంది.**
- ప్రధానమంత్రి మాతృ వందన పథకం కింద గర్భిణీ స్త్రీలకు రూ. 6000 నగదు సాయం అందిస్తోంది. **(కేసీఆర్ కిట్‌లో సగం వాటా కేంద్రానిదే)**. మహిళకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులను 26 వారాలకు పెంచింది.
- మోదీ ప్రభుత్వం గత నాలుగేళ్లలో స్వచ్ఛ భారత్ అభియాన్ కింద గ్రామాల్లో 7.25 కోట్ల మరుగుదొడ్లు నిర్మించింది. **మరుగుదొడ్డి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రూ. 12 వేలల్లో కేంద్రం వాటా 75% ఉంది.**
- ప్రధానమంత్రి ఉజ్జ్వల యోజన ద్వారా మోదీ ప్రభుత్వం 5 కోట్ల మహిళలకు ఉచితం గ్యాస్ కనెక్షన్లు అందించారు. 2020 నాటికి 8 కోట్ల మంది మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుంది. **తెలంగాణలో 25 లక్షల మందికి ఉచిత గ్యాస్ కనెక్షన్లు** అందిస్తున్నారు. దేశంలోని మొత్తం గృహాలలో ఎల్‌పీజీ కనెక్టివిటీ 83%కి పెరిగింది.
- ప్రపంచంలో అతిపెద్ద వైద్య బీమా పథకం **"ఆయుష్మాన్ భారత్"** ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ. 5 లక్షల వైద్య బీమా అందించనుంది. దీని ద్వారా దేశంలో 50 కోట్ల మందికి ప్రయోజనం చేకూరుతుంది. దేశంలో 3000 జన ఔషధి కేంద్రాల ద్వారా చవకగా జనరిక్ మందుల సరఫరా చేస్తోంది. ప్రజలకు 50% పైగా ఆదా అవుతుంది. తెలంగాణకు ఎయిమ్స్ **(AIIMS)** మంజూరు చేసింది.
- ప్రధానమంత్రి అవాస్ యోజన ద్వారా పేదలకు 1 కోటి ఇండ్ల నిర్మాణం. 2022 నాటికి ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు, గత నాలుగేళ్లలో **తెలంగాణ రాష్ట్రానికి 2.10 లక్షల ఇండ్లు మంజూరీ అయితే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిధులను డబుల్ బెడ్‌రూమ్ పథకానికి వినియోగించుకుంది.**
- 14వ ఆర్థిక సంఘం నిధులను 100% గ్రామ పంచాయితీలకు నేరుగా బదిలీ చేయడం వల్లనే గ్రామాలలో పారిశుధ్యం, విద్యుత్ బిల్లులు, తాగునీటి బిల్లులు మరియు సిబ్బంది జీతభత్యాలు తదితర అవసరాలు తీరుతున్నాయి. **ఇప్పటివరకు కేంద్రం రాష్ట్రానికి రూ. 4500 కోట్లు ఇచ్చింది.** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం, నూతన పంచాయితీ భవనాలు, అంగన్‌వాడీ భవనాలు, స్కూల్ భవనాలు, ప్రహరీ గోడలు, స్మశాన వాటికల నిర్మాణం జరుగుతుంది.
- భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్.అంబేద్కర్ జీవితంతో ముడిపడిన 5 స్థలాలను పంచతీర్థ పేరుతో స్మారక కేంద్రాలుగా, పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దింది. ఢిల్లీలో డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ ప్రారంభించింది. కేంద్ర ప్రభుత్వం నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించింది.
- డా॥ శ్యామప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్ కింద దేశంలో 300 గ్రామీణ మండలాల్లో పట్టణ ప్రాంతాలతో సమానంగా సౌకర్యాల కల్పన. **తెలంగాణలో 20 (క్లస్టర్స్) మండలాలకు అవకాశం లభించింది.** ఆయా గ్రామాల్లో రూ. 100 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంది.

**భారతీయ జనతా పార్టీ - తెలంగాణ**